బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై దాడి

కారు అద్దాలు ధ్వంసం

పగిలిన కారు వెనుక అద్దం

ములుగు, మార్చి26(నమస్తేతెలంగాణ) : ములుగు మండలం కాసిందేవిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ దేవరనేని స్వామిరావు ఇంటిపై అర్ధరాత్రి దాడి జరిగింది. గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు స్వామిరావుకు చెందిన కారు ముందు, వెనుక అద్దాలను పగులగొట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. స్వామిరావు మంగళవారం కారులో ములుగుకు వచ్చి రాత్రి సమయంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఓ యువకుడు మద్యం మత్తులో కారును అడ్డగించాడని తెలిపారు. ఈ క్రమంలో స్వామిరావు పక్కకు జరగమని అడిగిన క్రమంలో సదరు యువకుడు వాగ్వాదం చేస్తూ గొడవకు దిగాడు. మరో ముగ్గురు స్నేహితులను పిలిపించుకొని గొడవను తీవ్రతరం చేసినట్లు చెప్పారు. గమనించిన చుట్టు పక్కల వారు ఇరువురిని సముదాయించి స్వామిరావును ఇంటికి పంపించారు. స్వామిరావు తన ఇంటి ముందు కారు పార్క్ చేసుకొని పంట చేనుకు రాత్రి కాపాలా నిమిత్తం వెళ్లాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి కొందరు వ్యక్తులు ఇంటి ఆవరణలోకి చొరబడి ఇంటి తలుపులను కొట్టి స్వామిరావును పిలువగా ఇంట్లో ఉన్న అతని తల్లి తలుపులు తీయలేదు. దీంతో ఆగ్రహానికి లోనైన సదరు వ్యక్తులు కారు ముందు, వెనుక అద్దాలను బండరాళ్లతో పగలగొట్టారని పేర్కొన్నారు. ఉదయం స్వామిరావు గ్రామంలో ఆరా తీసి ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కాగా, మాజీ ఎంపీటీసీ ఇంటిపై జరిగిన దాడి గ్రామంలో చర్చనీయాంశమైంది. స్వామిరావుతో గొడవ పడిన సదరు యువకులే ఈ దాడి చేశారా..? లేక మరెవరైనా ఇతర కారణాలతో దాడి చేశారా..? అనేది పోలీసుల విచారణలో తేలనున్నది.

రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగులు పరేషాన్ ?

- ఏప్రిల్ 5తో ముగిస్తున్న గడువు
- రెవెన్యూలో సర్టిఫికెట్ల జారీ ఆలస్యంతో గడువు పెంచాలి
- బీఆర్ఎస్ నాయకుల జాటోత్ రూపానాయక్

మహాముత్తారం, మార్చి 27 : తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించేందుకు నూతనంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులను గందరగోళానికి గురిచేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ రూపానాయక్ అన్నారు. బుధవారం ఆయన నమస్తేతో ఫోన్లో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే నేరుగా సహాయం చేసేందుకు ప్రభుత్వం ఈ స్కీము తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి అందిస్తామని చెబుతున్నారని, రాజకీయ పార్టీలకు అతీతంగా సబ్సిడీ రుణాలు ఇస్తారో లేదో వేచి చూడాల్సిందేనని అన్నారు. చాలామంది యువతకు రేషన్‌కార్డులు లేకపోవడం, కావాల్సిన సర్టిఫికెట్లు అందకపోవడం వల్ల దరఖాస్తు గడువు పెంచాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 160 of 2025
In
E.P.No. 254 of 2024
In
A.R.B No. 50 of 2017
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.V.CHANDRASHEKAR & Others ...Jdrs

NOTICE

To
Jdr No.4 GOGGELA SRINIVASA RAO, S/o. SAMMAIAH,
Plot No. 813, Subhash Colony, Bhupalapalli
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 30.04.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- S.SANJAY KUMAR
Advocate for Award-Holder
Godavarikhani

నేడు వేలం పాట

మహదేవపూర్, మార్చి 26 : మండల కేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు జీపీ షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్లు, తైబజార్ (వారంతపు సంత)లకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు నేడు సాయంత్రం 5గంటల లోపు షట్టర్ల కోసం రూ.10వేలు, తైబజార్ కోసం రూ.30 వేలు ముందస్తుగా డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనే వారు జీపీలో ఎలాంటి పాత బకాయిలు ఉండకూడదన్నారు. మరింత సమాచారం కోసం జీపీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

jobs Apply Now!

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF NAME
★I, KAKAVETI SWARNALATHA W/o KAKAVETI BHASKAR, R/o H.No. 2-10-361/1/4/101, Teachers Colony, Phase-II, Waddepally, Hanamkonda. T.G. Have changed my name from KAKAVETI BHARGAVI W/o KAKAVETI BHASKAR to KAKAVETI SWARNALATHA W/o. KAKAVETI BHASKAR for all purposes.
NTW-000

LOST OF DOCUMENT
I, Vasumathi Nyalakonda, W/o Late N.Manikya Rao, Aged: 71 Yrs, R/o 5-11-178/D/6, Swapnalok Complex, Naimnagar, Hanamkonda, Hanumakonda Dist., Giving paper advertisement in Related to Lost of Original Link Sale Deed No. 4731/1994 pertains to Open Plot No 2 in SY No. 59, Admeasuring 555.55 Sq.Yds at rekurthi Village, Karimnagar Dist. Lost document on 23-03-2025 near excise colony, Hanamkonda. If any body finds my above said sale deed, Pls
Call: 8099257551

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

లక్ష్యంపై నిర్లక్ష్యం..!

- పన్నుల వసూళ్లలో అధికారుల అలసత్వం
- మిగిలింది ఇక ఐదురోజులే..

భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం

కృష్ణకాలనీ, మార్చి 26 : వంద శాతం పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వం చెప్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యంతో సర్కారు లక్ష్యం నెరవేరడంలేదు. ప్రతి రోజూ కాలనీల్లో సిబ్బంది తిరిగినా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారి పనితీరు సైతం నామమాత్రంగానే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలనే లక్ష్యంతో భూపాలపల్లి మున్సిపాలిటీలో తొమ్మిది బృందాలను ఏర్పాటు చేశారు. కానీ, కొందరు అధికారులు తమకేమీ సంబంధం లేనట్టుగా కార్యాలయంలోనే కూర్చొని సిబ్బందిని పంపిస్తున్నారు. ప్రభుత్వం విధించిన గడువు ఇంకా తొమ్మిది రోజులే ఉన్నా వంద శాతం పన్నులు వసూలు కావడం కష్టమేనని అనుమానాలు వ్యక్తమవుతున్నారు.

టార్గెట్ చేరుకోని ప్రత్యేక డ్రైవ్ బృందాలు..

ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమై 11నెలల 26 రోజులు గడిచినప్పటికీ పసూలైన పన్నులు కేవలం 65.50 శాతం (రూ.3,73,12,000) మాత్రమే. గడువు లోపు వందశాతం పన్నులు రూ. 5,78,72,000 వసూలు చేయాలనే లక్ష్యంతో ఫిబ్రవరి నుంచి అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో ఐదుగురు చొప్పున వసూళ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడంలేదు. మిగిలిన ఐదురోజుల్లో మిగతా 34.50శాతం (రూ.2,05,60,000) వసూలు చేయడం సాధ్యమయ్యేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ పరిధిలో 1,271 మంది మొండి బకాయిదారులను గుర్తించి వారికి అధికారులు రెడ్ నోటీసులు జారీ చేయడంతో కేవలం 721మంది మాత్రమే చెల్లించారని సిబ్బంది వాపోతున్నారు.

మున్సిపల్ పరిధిలో 1,209 ప్రభుత్వ కార్యాలయాలు

మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయ భవనాలు 1,209 ఉన్నాయి. ఇందులో సింగరేణి సంస్థకు చెందిన క్వార్టర్లు, భవనాలు సైతం ఉంటాయి. వీటి నుంచి దాదాపు రూ.55లక్షలు రావాల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు కాలేదు. అయినప్పటికీ ప్రభుత్వం కార్యాలయాల నుంచి వచ్చే ఆదాయంపై దృష్టి సారించకపోవడం శోచనీయం. పన్నుల వసూళ్లపై ప్రజలకు తెలిసే లా ప్రచారం చేయకపోవడం కూడా కారణంగా చెప్పవచ్చు.

గడువు వరకు 100శాతం పూర్తి చేస్తాం..

ఈ నెలాఖరు వరకు 100శాతం పన్నులు వసూలు చేస్తాం. ఇప్పటి వరకు 61.91 శాతం వసూలు చేశాం. ఇంకా 39.09 శాతం వసూలు చేయాల్సి ఉంది. అధికారులు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేస్తాం. ఈ ఆర్థిక సంవత్సరం సర్వేలు, ప్రజాపాలన వంటి ప్రభుత్వ సమావేశాలు ఎక్కువగా జరుగడం వల్ల సిబ్బంది పూర్తిగా ఆ విధుల్లోనే పాల్గొన్నారు. దీంతో పన్నుల వసూళ్లలో కొంచెం వేగం తగ్గింది. బకాయిదారులందరూ పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి.

- వేల్పుల భాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

లింగాపూర్ సమీపంలో పులి సంచారం

వెంకటాపూర్, మార్చి 26 : మండలంలోని లింగాపూర్ జాతీయ రహదారి శివారులో, నందిపాడు ప్రాంతంలో మంగళవారం సాయంత్రం పులి సంచారిస్తుండగా గొత్తికోయలు గమనించి లింగాపూర్ గ్రామస్తులకు సమాచారం అందించారు. వారు బుధవారం ఉదయం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ములుగు ఎస్ఆర్ శంకర్ అటవీశాఖ సిబ్బందితో కలిసి పులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించి పాద ముద్రలను గుర్తించారు. అనంతరం ఎస్ఆర్ శంకర్ విలేకరులతో మాట్లాడారు. పఏ్రా రేంజ్ పరిధిలో పులి సంచరిస్తున్నట్లు తెలిపారు. లింగాపూర్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన కూడా పులి సంచరించినట్లు చెప్పారు. పాదముద్రల ఆధారంగా పులిని ట్రేస్ చేస్తున్నామన్నారు. ప్రజలు, మేకలకాపరులు అటవీప్రాంతంలోకి వెళ్లొద్దన్నారు.

క్రీడాకారులను అభినందించిన జీఎం

కృష్ణ కాలనీ, మార్చి 26 : సింగరేణి భూపాలపల్లి ఏరియా స్విమ్మింగ్ పూల్‌లో డిసెంబర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మెడల్స్ సాధించి, విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను బుధవారం సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తన చాంబర్‌లో అభినందించారు. కోచ్ పాక శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. డీవైపీఎం క్రాంతికుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, ఏరియా అధికార ప్రతినిధి మారుతి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్ రాజమౌలి పాల్గొన్నారు.

ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

భూపాలపల్లి రూరల్, మార్చి 26 : రూరల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేను రూరల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ప్రదీప్ లోకండే మర్యాద పూర్వకంగా కలిసి యోగా, ధ్యానం, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, నీతి కథల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో రూరల్ రిలేషన్ సంస్థ ప్రతినిధులు నితీన్ కుమార్, నంద కుమార్, సీసీ ఫసియోద్దీన్ పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి ఏపీఎంకు ఎన్‌క్యూఏఎస్ గుర్తింపు

మహదేవపూర్, మార్చి 26 : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్యూఏఎస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్) గుర్తింపు లభించిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మీత తెలిపారు. ఈ నెల 10న జాతీయ ఆరోగ్య వ్యవస్థ వనరుల కేంద్రం, జాతీయ హెల్త్ మిషన్ మినిస్ట్రీ, హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు బ్రాహ్మణపల్లి ఏపీఎంలో జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆరోగ్య ప్రమాణాలు, వసతులు, సౌకర్యాలను పరిశీలించి ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు తెలిపారు.

మొక్కలను పసిపిల్లల్లా చూడాలి

వెంకటాపూర్, మార్చి 26 : మొక్కలను పసిపిల్లల్లా చూసుకోవాలని ములుగు ఏపీడీ వెంకటనారాయణ అన్నారు. బుధవారం వెంకటాపూర్, నల్లగుంట, లక్ష్మీదేవిపేట గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. మొక్కల వివరాలు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో నారగోని సునీత, ఈసీ జనగాం సురేశ్, ప్లాంటేషన్ మేనేజర్ కిశోర్, పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్, దామోదర్, రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పోలోజు రామాచారి, జనగాం సునీత, కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

గణపురం, మార్చి 26 : మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు అటెండెన్స్ రిజిస్టర్లు, ల్యాబ్, ఫార్మసీని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, సూపర్‌వైజర్ పరమేశ్వర్, శిరీషా, కృష్ణవేణి, విజయలక్ష్మి ఉన్నారు.

వలస కూలీలకు తాళ్ల గూడెం పీహెచ్‌సీ నుంచి మలేరియా కిట్లు

వాజేడు, మార్చి 26 : మండలంలో మిర్చి కోతల కోసం ఛత్తీస్‌గఢ్ నుంచి మండలానికి ఐదువేలమందికి పైగా వలస కూలీలు వచ్చి నివాసం ఉంటున్నారు. వీరికి మలేరియా పరీక్షలు చేసేందుకు పేరూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా కిట్స్ అందుబాటులో లేవు. దీంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తాళ్ల గూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి గొంది సత్యనారాయణ కు బుధవారం పేరూరు హెచ్ఈవో పాయం వేణుగోపాలకృష్ణ పరిస్థితి వివరించారు. దీంతో అక్కడి పీహెచ్‌సీ నుంచి నోడల్ పర్సన్ తిరుపతి ద్వారా 50మలేరియా కిట్స్ వలస కూలీల పరీక్షల కోసం తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇంటర్ స్టేట్ వైద్య సేవల్లో భాగంగా ఒకరికొకరు పరస్పర సహకారం అవసరం ఉంటుందని వేణుగోపాలకృష్ణ తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

సమీక్షా సమావేశాల్లో అధికారులు

మహదేవపూర్(కాళేశ్వరం)/భూపాలపల్లి రూరల్/రేగొండ/కాటారం, మార్చి 26 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి మండలం ప్రత్యేకాధికారి, సీపీవో బాబూరావు, రేగొండ మండల ప్రత్యేక అధికారి సునిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయా మండల కేంద్రాత్తో ఆయా శాఖల అధికారులు, జీపీ కార్యదర్శులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచి, వారికి వంద రోజుల పని కల్పించాలని ఆదేశించారు. ఈ నెల 31లోపు వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, ఎల్ఆర్ఎస్‌ను ప్రజలు వినియోగించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పదో తరగతి పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్ వేర్వేరుగా తనిఖీ చేశారు. వసతులపై ఆరా తీశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కాటారంలో ఎంపీడీవో బాబు అధ్యక్ష తన జరిగిన సమావేశంలో హౌసింగ్ పీడీ లోకిలాల్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీర స్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ తదితరులు పలు అంశాలపై సమీక్షించారు. మహదేవపూర్‌లో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఆర్ఐ జగన్మోహన్‌రెడ్డి, జీపీ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, సతీశ్, రమేశ్, గాయత్రి, సృజన్, సమ్మయ్య, మంసూర్, కుమార్, అంజలిరెడ్డి, భూపాలపల్లిలో ఎంపీడీవో నాగరాజు, తహసీల్దార్ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఈలు, ఏపీవోలు, ఈసీలు, రేగొండలో ఎంపీడీవోలు వెంకటేశ్వర్‌రావు, రాంప్రసాద్, తహసీల్దార్ స్వేత, వీరభద్రం, ఏఈలు, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు కాటారంలో ఏపీవో వెంకన్న, కార్యదర్శులు, టీఏలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన

అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆశల ఆందోళన

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న ఆశ వర్కర్లు

ములుగురూరల్, మార్చి 26 : ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన ఆశలను అర్ధరాత్రి అరెస్టు చేయడం, గృహ నిర్బంధం, హైదరాబాద్ చేరుకున్న ఆధలపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని నిరసిస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు అందించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సద్దాం హుస్సేన్, ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, చుంచు మంజుల, యశోధ, రమ, పద్మ, కవిత, రజిత, స్వప్న, లక్ష్మి, విజయ, సమ్మక్క పాల్గొన్నారు.

బారికేడ్లు తొలగించిన పోలీసులు

ములుగురూరల్, మార్చి 26 : ములుగు మండలంలోని జంగాలపల్లి జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఉన్న బారికేడ్లను బుధవారం డీఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బంది తొలగించారు. డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా బారికేడ్లను తొలగించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో రోడ్డు సెఫ్టీ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ పోలీస్ అధికారి, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు రోడ్లకు ఇరువైపులా ఉండే దుకాణాదారులకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు గ్రూప్‌లో సమాచారం అందిస్తే ప్రమాద బాధితులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించి ప్రాణాలు రక్షించే అవకాశం ఉంటుందని డీఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వ్యాపారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎస్పీ రవీందర్ హాజరై ప్రారంభించారు. ఆయన వెంట ఎస్సై వెంకటేశ్వరరావు, షాపు యజమానులు మాట్ల భద్రి, శ్రీనివాస్, రియాజ్ ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ఏటూరునాగారం, మార్చి 26 : మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ జనోత్సవాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడు విభాగాల్లో పోటీలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా, సంపత్, రమేశ్, జీవవేణి, భావన, భాస్కర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఏటూరునాగారం, మార్చి 26 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఏటూరునాగారం, రామన్నగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం గుండెపోటుతో మృతి చెందిన పోస్టల్ ఉద్యోగి సాబీర్ హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, తాడూరి రఘు, చిట్టం నాగరాజు, దన్నపునేని కిరణ్, గండ పెల్లి నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జూడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, ముస్తాఫా పాల్గొన్నారు.

మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలి

తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

ములుగురూరల్/వెంకటాపూర్, మార్చి 26 : గ్రామ స్థాయిలో సిబ్బంది మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలని డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ములుగులో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కానున్నదని, అందులో భాగంగానే గ్రామ పాలన అధికారుల నియామకమైందన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాములు, రమేశ్, ఉమ్మడి జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ములుగుకు వచ్చిన లచ్చిరెడ్డి రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ ఆలయ విశిష్టత, శిల్ప కళా సంపద గురించి లచ్చిరెడ్డికి వివరించారు. అనంతరం రామప్ప చెరువులో బోటు షికారు చేశారు. స్టేట్ మెంబెర్స్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ రాయితీ

కృష్ణ కాలనీ, మార్చి 26 : 2024-25 ఆర్థిక సంవత్సరం బకాయి పడిన ఆస్తి పన్నుపై 90శాతం వడ్డీ మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా పన్ను చెల్లింపుదారులు ఆర్థిక సంవత్సరం 2024-25 వరకు గల ఆస్తి పన్ను బకాయిలపై గల వడ్డీనీ 90 శాతం వరకు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. కేవలం 10శాతం వడ్డీని ఒకేసారి చెల్లించి బకాయిలను పూర్తి చేసుకోవచ్చన్నారు. భూపాలపల్లి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఆస్తి పన్ను చెల్లించిన యజమానులకు వారి వడ్డీ రాయితీ భవిష్యత్ చెల్లింపులతో సర్దుబాటు చేస్తారని తెలిపారు.

యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి

తాడ్వాయి, మార్చి 26 : యాసంగి సీజన్ వరి ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం జిల్లాలోని పలు మండలాలకు చెందిన పీఏసీఎస్ అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ జీ మాట్లాడుతు రైతులకు మద్దతు ధర వచ్చేలా, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి